నమస్తే తెలంగాణ

## సింగరేణి స్థలాల్లో నివాసులకు
# పట్టాలిచ్చిన ఘనత బీఆర్‌ఎస్‌దే..

- కారుణ్యంతో కార్మిక కుటుంబాల్లో సంతోషం
- కాంగ్రెస్, బీజేపీ తో ప్రజలకు ఒరిగేదేమీ లేదు
- పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకాని



బెల్లంపల్లి : మాట్లాడుతున్న ఎంపీ వెంకటేశ్ నేతకాని

బెల్లంపల్లి, నవంబర్ 26: సింగరేణి స్థలాల్లో నివాసముంటున్న వారికి పట్టాలిచ్చిన ఘనత బీఆర్‌ఎస్‌దేనని, బెల్లంపల్లిలోని స్టేషన్‌రోడ్డు కాలనీలోని సింగరేణి క్వార్టర్లకు పట్టాలు పంపిణీ చేస్తామని పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని పేర్కొన్నారు. శాంతిఖని గని పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ఆధ్యక్షతన ఆదివారం రాత్రి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల అనంతరం సీఎండీతో ప్రత్యేకంగా మాట్లాడి పట్టాల పంపిణీ ప్రక్రియకు శ్రీకారం చుడుతామని హామీ ఇచ్చారు. ఇప్పటికే బెల్లంపల్లి పట్టణంలో సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఏడు వేలకుపైగా పట్టాలు ఇచ్చారని గుర్తు చేశారు. స్టేషన్‌రోడ్డు కాలనీలో కూడా తప్పకుండా పట్టాలు అందిస్తామని వెల్లడించారు. కాంగ్రెస్, సీపీఐ అనుబంధ సింగరేణి గుర్తింపు సంఘాలు కార్మికులకు ఉన్న హక్కులు పోగొట్టాయే తప్పా కొత్తగా ఏమీ సాధించలేదని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచే సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికుల సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని వెల్లడించారు. అప్పటి సంఘాలు పోగొట్టిన డిపెండెంట్ ఉద్యోగాలను తిరిగి కారుణ్య నియామకాలతో తీసుకువచ్చిన ఘనత కేవలం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇప్పటి వరకు కాపాడుకున్న సింగరేణి ఇక ముందు కూడా ఇలాగే సాగాలంటే మరోసారి సీఎంగా కేసీఆరే ఉండాలన్నారు. సింగరేణిలో బొగ్గు బ్లాక్‌లను ఇటీవల బీజేపీ ప్రభుత్వం ప్రయివేట్‌పరం చేయాలని చూస్తే కేసీఆర్ అడ్డుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో మరే సర్కార్ ఉన్నా సింగరేణి ప్రైవేట్ పరమవుతుందన్నారు. స్టేషన్‌రోడ్ కాలనీలో చిల్డ్రన్ పార్కు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని వివరించారు. దుర్గం చిన్నయ్యకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బెల్లంపల్లి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు వెంకటరమణ, రాజనాల రమేశ్, అనుముల సత్యనారాయణ, కొట్టే రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్‌తోనే సింగరేణి కార్మికులకు మేలు..**

శ్రీరాంపూర్, నవంబర్ 26 : సింగరేణి కార్మికులకు కేసీఆర్ పాలనలోనే మేలు జరిగిందని నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్, నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్ రావు పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ ఏరియా 3వార్డు ఆర్కే 6 కాలనీ, కృష్ణాకాలనీలో కౌన్సిలర్ పంబాల గంగా ఎర్రయ్య, 6వ వార్డు ఆర్కే 8 కాలనీ, శ్రీరాంపూర్ కాలనీలో కౌన్సిలర్ పూదరి కుమార్, మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి, 9వ వార్డు వాటర్ ట్యాంక్ ఏరియాలో చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి దివాకర్‌రావు గెలుపు కోసం వాడవాడలా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభాల వాటాను 16 శాతం నుంచి 32 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కారుణ్య ఉద్యోగం సాధించిన యువకులు ఓటు ద్వారా కృతజ్ఞత చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెడిక లక్ష్మి, చీడం మహే శ్, నాసర్, అన్నపూర్ణ, మహిళా అధ్యక్షురాలు రౌతు రజిత, వార్డు అధ్యక్షుడు జక్కుల కుమార్, బండి తిరుపతి, సూర్యకుమారి పాల్గొన్నారు.



సీసీసీ నస్పూర్ : నాగార్జునకాలనీలో ప్రచారం చేస్తున్న టీబీజీకేఎస్, బీఆర్‌ఎస్ నాయకులు

**మరిన్ని హక్కుల రావాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి**
**-టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి**

సీసీసీ నస్పూర్, నవంబర్ 26: సింగరేణి కార్మికులకు సీఎం కేసీఆర్ అనేక హక్కులు కల్పించారని, మరిన్ని హక్కులు రావాలంటే మరోసారి బీఆర్‌ఎస్‌కు ఓటువేసి గెలిపించాలని టీబీజీకేఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి కార్మిక కుటుంబాలను కోరారు. ఆదివారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కార్మిక వాడల్లో టీబీజీకేఎస్, బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలిండియాలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ 32 శాతం లాభాల వాటా ఇచ్చారని గుర్తుచేశారు. కోలిండియాలో లేని అనేక హక్కులు కల్పించారని ఆయన వివరించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్మికులంతా బీఆర్‌ఎస్ వైపే ఉంటున్నారని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కార్మిక కుటుంబాలు తప్పకుండా బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో జాబ్రిగౌస్, 11వ వార్డులో జబీన్ హైమద్, 24వ వార్డులో మర్రి మొగిలి, తదితర వాడల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుర్మిళ్ల అన్నపూర్ణమోహన్, నాయకులు బండి రమేష్, పెట్టం లక్ష్మణ్, వెంగల కుమారస్వామి, రామిడి మహేందర్‌రెడ్డి, రౌతు రజిత, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, నీలం సదయ్య, పీవీ రావు, చిట్టంపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

**కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

రెబ్బెన, నవంబర్ 26: ఆసిఫాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని సింగరేణి కార్మికులు భారీ మెజార్టీతో గెలిపించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గోలేటిటౌన్‌షిప్ కార్మికకాలనీల్లో ఆదివారం సాయంత్రం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలు, కార్మికులకు కేసీఆర్ కల్పించిన హక్కులు వివరిస్తూ బీఆర్‌ఎస్ గెలిస్తే అమలయ్యే పథకాలపై అవగాహన కల్పిస్తూ బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**మందమర్రిలో జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం.**

మందమర్రి, నవంబర్ 26: మందమర్రి మున్సిపాలిటీలో ఒకటవ జోన్ కార్మిక కాలనీలో నాయకులు టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లతో బీఆర్‌ఎస్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. పాత బస్టాండ్, రామన్ కాలనీ, యాపల్ ఏరియాలతో పాటు శాంతినగర్‌లో నాయకులు , కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అనుబంధ సంఘల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మందమర్రి : ఒకటవ జోన్‌లో పోస్టర్లతో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



రెబ్బెన : గోలేటిటౌన్‌షిప్‌లో టీబీజీకేఎస్ నాయకుల ప్రచారం



శ్రీరాంపూర్ : 6వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్ కుమార్

## కౌంటింగ్ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ బదావత్ సంతోష్



మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్,నవంబర్ 26 : ఎన్నికల్లో భాగంగా ఈ నెల 30న పోలింగ్ అనంతరం డిసెంబర్ 3వ తేదీన చేపట్టనున్న కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణలో కౌంటింగ్ సూపర్‌వైజర్లు,సూక్ష్మపరిశీలకులు, సహాయకులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి , అదనపు కలెక్టర్ రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ , మంచిర్యాల రిటర్నింగ్ అధికారి రాములు, చెన్నూరు రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రమేశ్,లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ తిరుపతితో కలిసి కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సూక్ష్మపరిశీలకులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబరు 2న నిర్వహించనున్న రెండో విడుత శిక్షణ కార్యక్రమంలో కౌంటింగ్ సంబంధిత అంశాలను పూర్తిగా నేర్చుకోవాలని,కౌంటింగ్ కేంద్రంలో లెక్కింపు విధానం ,టేబుళ్లు ఇతర ఏర్పాట్లపై శిక్షణ అనంతరం అదే రోజున గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాజకీయపార్టీల ఏజెంట్లకు కనిపించే విధంగా పూర్తి పారదర్శకంగా లెక్కింపు ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈవీఎంల నిర్వహణలో సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని తెలిపారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

సీసీసీ నస్పూర్, నవంబర్ 26: సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీరాంపూర్ 140/2018 ఆధ్వర్యంలో నస్పూర్‌కాలనీలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడపాక లక్ష్మణ్, నక్క సుమన్, గోదారి మురళీ, అందె వెంకటేష్, ఎర్రోళ్ల శంకర్, నర్సింగరావు, శెట్టి శంకరయ్య, వేల్పుల ప్రవీణ్, సంకె సతీష్, సుందిల్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

**లక్షెట్టిపేటలో..**

లక్షెట్టిపేట, నవంబర్ 26: పట్టణంలోని అంబేత్కర్ విజ్ఞాన మందిరంలో ఆదివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ముల్కల్ల రాందాస్, రాష్ట్ర నాయకులు దమ్మనారాయణ, జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, మండల నాయకులు బైరం రవి, లింగంపల్లి వెంకటేశ్, ఆకనపల్లి శిల్పితి, దిలీప్, పట్టణ నాయకులు తోగరి రాజు, అల్లంపల్లి రమేశ్, గుత్తికొండ శ్రీధర్, చుంచు రమేశ్, కల్లెపల్లి విక్రమ్, దర్శనాల నవీన్, లింగంపల్లి సుధాకర్, మామిడి సందీప్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దొండ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం..


- అడ్డుకున్న అధికారులు



అక్రమ నిర్మాణాన్ని ట్రాక్టర్‌తో చదును చేస్తున్న సిబ్బంది

మందమర్రి, నవంబర్ 26: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ సెంటర్‌లో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ఒక వ్యాపారి యత్నించగా మున్సిపల్ అధికారులు అడ్డుకున్నారు. మార్కెట్ స్టేట్ బ్యాంక్ పక్కన గల ప్రభుత్వానికి చెందిన ఖాళీ స్థలం పై కన్నేసిన సదరు వ్యాపారి గతంలో కబ్జాకు ప్రయత్నం చేయగా స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన అధికారులు అడ్డకుని స్థలంలో ప్రభుత్వ భూమి ఎవరు ఆక్రమించేందుకు యత్నించినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ అధికారులు బోర్డును ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్న తరుణంలో అధికారులు, నాయకులు ఎన్నికల పనిలో ఉంటారని భావించిన వ్యాపారి ఆదివారం సెలవు దినం కావడంతో మరోమారు ఆక్రమించడానికి అక్రమ కట్టడం పనులు చేపట్టారు. విషయం గమనించిన స్థానికులు, నాయకులు ఫిర్యాదు చేయడంతో స్పందించిన మున్సిపల్ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కబ్జా యత్నాన్ని అడ్డుకుని అక్రమ నిర్మాణాన్ని ట్రాక్టర్‌తో కూల్చి వేశారు. దీని పై మున్సిపల్ కమీషనర్ గద్దె రాజు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడితే సహించేది లేదన్నారు. భూకబ్జా పై రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

# నేడు కార్తీక పౌర్ణమి



- జాతరకు ముస్తాబైన గూడెం గుట్ట

దండేపల్లి, నవంబర్26: నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా నదీ స్నానాలు, దీపారాధానలు, తులసి, దైవపూజలకు జిల్లావాసులు సిద్ధమయ్యారు. కార్తీకపౌర్ణమి రోజు ఉదయాన్నే ఉసిరికాయ స్నానం ఆచరించి తులసికోట దగ్గర కార్తీక దీపం వెలిగించడం ఆనాదిగా వస్తున్న సంప్రదాయం. సాయంత్రం ఇళ్ల ముంగిళ్లలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించగా, పిల్లలు బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహిస్తారు.

**ముస్తాబైన ఆలయాలు..**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయం ముస్తాబైంది. ఆలయాన్నీ రంగు రంగుల విద్యూత్ దీపాలతో అలంకరించారు. సుమారు 60–80 వేల మంది భక్తులు వస్తున్నట్లు ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికోసం సుమారు 40వేలకు పైగా లడ్డూలు, 25వేల పులిహోరా ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. షామియానాలు, తాత్కాలిక వ్రత మండపాలను సిద్ధం చేశారు. గోదావరిలో లోతైన ప్రదేశాలకు వెల్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాట్లు చేస్తున్నారు.మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక షెడ్లు నిర్మించామని, దర్శనానికి ఘాట్ రోడ్డు గుండా భారీకేడ్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

**మార్కెట్‌లో కార్తీక పౌర్ణమి సందడి**

మంచిర్యాల ఏసీసీ, నవంబర్ 26 : కార్తీక పౌర్ణమి వేడుకలను ఆలయాలను ముస్తాబు చేశారు. నేడు ఉదయం భక్తులకు ఆలయానికి చేరుకుని వత్తులు, ఉసిరక దీపాలు వెలిగించనున్నారు. ఆదివారం మార్కెట్‌లో ఉసిరికాయలు, గుమ్మడికాయలు, సాంబ్రాణి, ప్రతిమలు, వత్తులను కొనుగోలు చేసువారితో సందడిగా మారింది.